కర్నూలు | నంద్యాల
వార్త
9 జూన్, 2024 ఆదివారం పేజీలు 4


# సంగమేశ్వరంలో స్వల్పంగా పెరిగిన కృష్ణ జలాలు

**కొత్తపల్లి, జూన్ 8, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కృష్ణానది తీరాన వెలసిన సప్తనదుల సంగమేశ్వర ఆలయ సమీపంలో కృష్ణాజలాలు శనివారం రెండు అడుగుల మేర వరద నీరు చేరిందని సంగమేశ్వర ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు. నైరుతి రుతుపవనాల వల్ల కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వరద నీరు వచ్చి చేరడంతో సంగమేశ్వరం వద్ద నీటి మట్టం పెరగడంతో శనివారానికి శ్రీశైల జలాశయ నీటిమట్టం 808 అడుగులకు చేరిందని భీమ లింగం ప్రాంగణంలో నీళ్ళు చేరుకుంటున్నాయి. ఈ సంవత్సరం భీమలింగం దర్శనం ఉండదన్నారు. నీటిమట్టం దాదాపు 820 అడుగులు చేరుకోగానే సంగమేశ్వర ఆలయం ప్రాంగణంలో ఉండే సామాగ్రి చలువ పందిరాలు, క్యాలైన్ పైపులు గ్రిల్స్ కరెంట్ సామాగ్రి తరలిస్తామని పురోహితులు తెలిపారు.



## దోమలతో జరభద్రం...
# వర్షాకాలంలో ప్రజలకు.. తప్పని వ్యాదులు..!

: మున్సిపాలిటి పరిధిలో మరిచిన ఫాగింగ్
: దోమల నివారణపై చర్యలు చేపట్టని మున్సిపల్ అధికారులు
: దళిత వాడ కాలనీలలో కనిపించని దోమల నివారణ చర్యలు
: వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్యజాగ్రత్తలు పాటించకుంటే తప్పని తిప్పలు



**వర్షాకాలం ప్రారంభంమై గత వారం రోజులు కావస్తున్నప్పటికి పట్టణ ప్రజలకు దోమల నివారణపై ఆరోగ్యశాఖ, మున్సిపల్ అధికారులు ఎలాంటి అవగాహన కార్యక్రమాలు కల్పించడం లేదని పలువురు ప్రజలు వాపోతున్నారు. దోమల కాటుకు జరభద్రం.. వర్షాకాలంలో ప్రజలకు తప్పని వ్యాదులు అంటూ ప్రజలు బెంబెల్తూతున్నారు. ప్రతి రోజు సాయంకాలంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు అధికం కావడంతో పట్టణంలో రోడ్లపై మురుగునీరు, కాల్వలో దుర్వాషన రావడంతో దోమ పాటుకు అధికంగా అయిందని చెప్పవచ్చు.**

**ఆత్మకూరు జూన్08,ప్రభాతవార్త:**
ముఖ్యంగా పలు వ్యాపారుల మద్యమా లలో డ్రైనేజి కాల్వలు పూడిక తీత పనులు లేకపోవడంతో సంవత్సరాల తరబడి అలా గే పట్టణంలో పేరుకపోయిందని చెప్ప వచ్చు. ఎస్పీఎజిపాలెం, ఏబిఎం పాలెం, సమీపాలలో డ్రైనేజి నీళ్ల రోడ్లపై ప్రవ హించి ప్రజలు వ్యాదుల పాలు అవుతున్నా రని చెప్పవచ్చు. ఏదిఏమైనప్పటికి పట్టణం లోని 24వార్డులలో మున్సిపల్ అధికారు లు, కౌన్సిలర్లు పర్యవేక్షణ చేసి డ్రైనేజి కాల్వలు లేని ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్, సున్నం మురుగునీటిపై వేస్టు ఆయిల్ మురుగునీరు నివారణకు పాగింగ్ చేయా లని ప్రజలు అధికారులను కోరుతు న్నారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి తిరిగి రక్తనమునాలను సేకరించి దోమకాటు కు గురైన కుటుంబాలను గుర్తిం చి వారికి మెరుగైన వైద్యసేవ చికిత్సలు అందించి వారిప్రాణాలను కాపాడే విదంగా ఆరోగ్య శాఖ, మున్సిపల్ అధికారులు ముందుకు రావాలనిప్రజలు వాపోతున్నారు.

# వర్షానికి సూచిక.. మృగశిర రాక..!

- వర్షాకాలానికి నాంది..
- వ్యవసాయ పనులకు శ్రీకారం..
- మార్కెట్లకు పోటెత్తిన చేపలు..
- ఉబ్బసానికి ఈ కార్తెలలోనే చేపల మందు..
- మృగశిర కార్తె ప్రారంభం..



**"రోళ్లు పగిలే ఎండలు ఉండే రోహిణి కార్తె ముగిసింది..వర్షాకాలానికి నాంది పలికే మృగశిర కార్తె వచ్చేసింది..అశ్వినిమొదలు రేవతి వరకు మనకున్న 27 నక్షత్రాల్లో సూర్యుడి ప్రవేశం ఆధారంగా కార్తె నిర్ణయం జరుగుతుంది.. భారతీయజ్యోతిష్య సాంప్రదాయం ప్రకారం ఒక్కో కార్తెలో ఒక్కో విధంగా ప్రకృతిలో మార్పులు జరుగుతుంటాయి.. ఈ క్రమంలోనేసూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించిన నాటి నుంచి నైరుతి రుతుపవనాలు వస్తాయి.. వాతావరణం ఒక్కసారిగాచల్లబడటం, ప్రకృతిలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి..ఖరీఫ్ సాగు కోసం ఉగాది తరువాత దుక్కులు దున్నిపొలాలను చదును చేసుకుని ఎరువులు, విత్తనాలు సిద్ధం చేసుకున్న రోహిణి కార్తెలో కురిసిన వర్షానికి రైతులు పంటల సాగుకు శ్రీకారం చుట్టారు.. అనవాయితి ప్రకారం జూన్ మొదటి వారంలో వచ్చే మృగశిర కార్తె వర్షానికి సూచికగా నేడు గ్రామీణ ప్రాంతాల్లో పండుగను చేసుకుంటారు".. ఈ పండుగ ద్వారా మారుతున్న వాతావరణానికి సిద్ధమవుతారు.. మృగశిర కార్తె ఆరంభం నుండే వ్యవసాయ పనులకు రైతులు శ్రీకారం చుడుతారు..**

**కోసిగి, జూన్ 8, ప్రభాతవార్త**

**కోడి మాంసం తప్పనిసరి:**
మృగశిర కార్తెను గ్రామీణ ప్రజలు 'మిరుగు కార్తె'గా పిలుస్తారు..ఈ కార్తెను గ్రామీణ ప్రాంతాల్లో అందరి ఇళ్లల్లో తప్పనిసరిగా ప్రత్యేక వంటకాలు చేసుకుంటారు.. అన్ని ఇళ్లల్లో అనేక రకాల వంటకాలు దర్శనమిస్తాయి.. మాంసాహారులు తప్పనిసరిగా కోడి మాంసంను తింటారు.. శాఖహరులు మాత్రం ఇంగువను బెల్లంలో కలిపి ముద్ద చేసుకుని మింగుతారు.. వాతా వరణంలోమార్పులు చేసుకుని వేసవి కాలం ముందు చలికాలంలో వచ్చే చలిని తట్టుకునేందుకు మిరు గు రోజు తప్పని సరిగా వేడిమిని పొందాలనే ఉద్దేశ్యంతో కోడి మాంసాన్ని విధిగా భుజిస్తారు..ఇక శాఖహారులు తిపి వంటకాలతో పాటు ఇంగువ, బెల్లం గుళికలను మింగుడం ఆనవాయితీ.. వంటకా ల్లో వేడిమిని పెంచేందుకు ఇంగు వను వినియోగిస్తారు..

**చేపలు తింటే ఆరోగ్యానికి మంచిది:**
ఈ మృగశిర కార్తెలో చేపలు తింటే ఆరోగ్యంగా ఉంటారనేది కొంత మంది నమ్మకం..దీంతో మాంసహా రులు మృగశిర కార్తెలో తప్పని సరిగా చేపలు తింటారు.. కార్తె ప్రారంభంలో చేపలు తినడం ఆనవాయితీగా వస్తుంది. శరీర సమతుల్యం, హృదయ సంబందిత వ్యాధుల నివారణకు చేపలు తినడం మంచిదని చెబుతున్నారు.. అనారోగ్య సమస్యలను దూరం చేసేందుకు చేపలు తినడం పూర్వీ కుల నుంచి ఆనవాయితీగా వస్తోంది.. ముఖ్యంగా ఈ మృగశిర కార్తెలో ఉబ్బసం ఉన్న రోగులకు బతికిన చేపలలో మందు ఉంచి అలానే ఉబ్బసం రోగులకు మింగిస్తారు..దీంతో మృగశిర కార్తె సమయంలో చేపలకి విపరీతంగా గిరాకి పెరుగుతుంది..

• వివరాలు 2లో

## మద్దిలేటిస్వామి ఆలయానికి రూ.7.81లక్షల ఆదాయం..!

**బేతంచెర్ల ,జూన్ 8, ప్రభాతవార్త:**



ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి ఆలయానికి శనివారం వివిధ రూపాల్లో భక్తులు చెల్లించిన దానితో రూ.7,81,770ల ఆదాయం చేకూరినట్లు ఈవో రామాంజనేయులు, చైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్ని జనసందోహంగా మారాయి. వర్షం కారణంగా భక్తులు కొంత ఇబ్బందులకు గురయ్యారు. వర్షాన్ని సైతం లెక్కచేయక స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. వేకువజాము నుండే స్వామివారికి గండదీపాలు, కేశఖండన, తలనీలాలు వంటి మొక్కులను చెల్లించుకున్నారు. దర్శనం టిక్కెట్లు, లడ్డూ ప్రసాదాల విక్రయం, వసతి గదుల అద్దెలు, విరాళాలు, వివిధ సేవల రూపంలో భక్తులు ఈ మొత్తాన్ని చెల్లించినట్లు వారు తెలిపారు. ఎడతెరిపిలేని వర్షాలతో స్వామివారి సమీపంలో ఉన్న మద్దిలేరులో జలకళలు ఉట్టిపడ్డాయి. దీంతో భక్తులు స్వామివారితోపాటు ప్రకృతి అందాలను ఆస్వాదించారు.



# చెత్త పన్ను.. రద్దు..!




**రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం ఏర్నాట్లు చేసిన చెత్త పన్నును వెంటనే రద్దు చేస్తామని ఎన్నికలల్లో ఇచ్చిన మామీ మేరుకు తెలుగు దేశం ప్రభుత్వం ఇంకా ఏర్పాటు కాక ముందే చెత్త పన్నును ప్రభుత్వం రద్దు చేస్తు జివో జారీ చేసింది,**

**నంద్యాల, జూన్ 8,ప్రభాతవార్తప్రతినిధి**
2019లో రాష్ట్రంలో అదికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం వివిద పను న్నలను ఎడా పెడా విదించిన విషయం విదితమే అందులో బాగంగా చెత్తపన్నును కూడా విదించింది, మున్సపాల్టిలో మన ఇళ్ల వద్దకు వచ్చే వాహనాలో మనము వేసే చెత్తకు పన్ను చెల్లించాలని అదేశాలు జారీ చేసింది.దీనితో అన్ని మున్సపాల్టిలో నిన్న మొన్నటి వరకు చెత్తకు పన్నువిదించారు. ఇలాంటి తరుణంలో సార్వత్రిక ఎన్నికలు రావడముతో ప్రదాన తెలుగు దేశం, జనసేన పార్టి నాయకులు చెత్త పన్నును వెంటనే రద్దు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు.వారు చెప్పినట్లుగను ఎన్నికల్లో తెలుగు దేశం పార్టి కూటమి ప్రభంజ నము సృష్టించి 165సీట్లు సాదించింది,దీనితో ఈ నెల 12వ తేదిన ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారము చేయబోతున్నారు. అయితే అయన ఇంకా ప్రమాణస్వీకారము చేయక ముందే ప్రభుత్వం చెత్త పన్నురద్దు చేస్తు జివో జారీ చేసింది.దీనితో నెలకు రూ 30నుండి రూ 150 వసూలు చేసే చెత్త పన్ను వసూలును మున్సపాల్టి సిబ్బంది మాని వేశారు. తిరిగి జివో వెలువడించేంత వరకు ఎలాంటి పన్నులు వసూలు చేయరాదని అదేశాలు జారీ చేసింది. దీనితో అన్ని మున్సపాల్టిలో చెత్త పన్ను రద్దు చేయడముతో అయా మున్సపాల్టిలో ఉన్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# పాణ్యంలో దాహం.. దాహం..!

**: 65 రోజులగా తాగునీటికై కట..కట**
**: ఖాళీ బిందెలతో సచివాలయం వద్ద నిరసన..!**

**నంద్యాల, జూన్ 8,ప్రభాతవార్తప్రతినిధి**
తాగునీటి సమస్య రావడం వేసవిలో సహజం కాని.. ఇక్కడ ఏకంగా కుండ పోత వర్షాలు కురుస్తున్న సమయంలో దాహం దాహం అంటే ఎంతో అశ్చర్యమును కలిగిస్తుంది.నీటి సమస్య అంటే ఒక రోజు,మమా అంటే మూడు రోజుల పాటు తలెతుంది కాని ఇక్కడ ఏకంగా 65 రోజుల నుండి అది కూడా ఎస్సి కాలనీలో మంచిఒ నీటికై కట కటా అంటున్నారు.అలాంటి సంఘటన పాణ్యంలో చోటు చేసుకుంది.నంద్యాల జిల్లా పాణ్యంలో ఎస్సి కాలనీలో తాగు నీరు లేక కాలనీవాసులు 65 రోజులుగా నానా ఇబ్బందుల పడుతున్నారు.నీటి సమస్య తీర్చాలని గ్రామ సర్పంచుకు పలు మార్లు వినతి పత్రము సమర్పించారు.అలాగే పంచాయితీ అదికారులదృష్టికి తీసుకుని రావడము కూడా జరిగింది.కాఇన పలితము మాత్రమే శూన్యమని కాలనీ మహిళు అంటున్నారు. ఎవరికి చెప్పిన ప్రయోజనము లేక పోవడముతో శనివారము ఉదయం 100మంది మహిళలు ఖాళీ బిందులతో గ్రామ సచివాలయం వద్ద బిందెలతో దర్నా చేశారు.



# మీడియా రంగంలో.. రామోజీరావు సేవలు మరువలేనివి

**- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు విద్య, జూన్ 8, ప్రభాతవార్తః**



ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో రామోజీరావు చేసిన సేవలు మరువలేనివని మాజీ రాజ్యసభ సభు ్యలు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక మౌర్యఇన్‌లో ఆయన కార్యాలయంలో రామోజీరావు మృతికి సంతాపం తెలిపి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా టీజీ మాట్లాడుతూ 50 సంవత ్సరాలు క్రితం సైకిల్‌మీద తిరిగే సామాన్య వ్యక్తి మీడియాలో ప్రవేశించి మీడియా రంగాన్ని కొత్త పుంతలు తొక్కించిన వ్యక్తిగా రామోజీరావు గుర్తింపు పొందారన్నారు. సామాన్యవ్యక్తిస్థాయి నుంచి ప్రపంచం మొత్తం గుర్తించుకునే వ్యక్తిస్థాయికి చేరుకోవడం వెనుక ఆయనకష్టం ఎంతో ఉందన్నారు. పత్రిక ద్వారా విద్యార్థులకు, రైతులకు, కార్మికులకు, వ్యాపారులకు, పారిశ్రామిక వేత్తలకు ఎంతో విలువైన సమాచారంతో సలహాలు, సూచనలు ఇచ్చేవారని టీజీ అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన ప్రజానాయకులకు ప్రజా అవసరాలను తెలియజేస్తు ప్రజలకు సేవ చేసేందుకు అవసరమైన సూచనలు అందించడంలో ఎప్పుడు ముందుండేవారని రామోజీరావు సేవలను టీజీ కొనియాడారు. తెలుగుమీడియా రంగానికి ప్రపంచఖ్యాతిని తెచ్చిన రామోజీరావు మనమధ్యలేకపోయినప్పటికి ఆయన అశయాలు ఎప్పటికి ఉంటాయని టీజీ వెంకటేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పరమేష్, పామన ్న, మాజీ కార్పొరేటర్లు గున్నా మార్క్, బాబురాజ్, టీజీవి ట్రేడ్ యూనియన్ నాయకులు వాయుగుండ్ల సుబ్బారావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి విజయంతో వైసీపీ నాయకులు దాడులకు పాల్పడడం సరికాదు

**కర్నూలు హాస్పిటల్, జూన్ 8, ప్రభాతవార్తః**



కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయంతో వైసీపీ నాయకులు దాడులకు పాల్పడడం సరికాదని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో టిడిపి కార్యకర్తలపై వైసీపీ నాయకులు దాడులు చేశారని బాధితులతో కలిసి కర్నూలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాసమావేశం నిర్వ హించారు. కోడుమూరులో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించబోమని ఎమ్మెల్యే దస్తగిరి వైసీపీ నాయకులను హెచ్చరించారు. కోడుమూరు తెదేపా ఇంచార్జ్ విష్ణువర్థన్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ప్రజలు అండగా ఉన్నారని ఇది సహించలేక వైసీపీ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వైసీపీ నాయకుల దౌర్జన్యాలకు ఏవరు భయపడరన్నారు. దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూలు డిఎస్పీ విజయ్‌శేఖర్‌కు ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతికి సంతాపం తెలిపారు.

# పంట పొలాల్లో ఇసుక మేటలు..

**- మట్టిలో కొట్టుకుని పోయిన విత్తనాలు.. నష్టపోయిన రైతులు..**



**జంపాపురం/భూంపల్లి(కోసిగి), జూన్ 8, ప్రభాతవార్త**
ఆరుగాలం కష ్టపడి పొలాలను చదును చేసి గత వారం క్రితం కురిసిన వానలకు రైతులు పొలాల్లో విత్తనాలు నాటారు.. అయితే వారు కష్టపడిన ప్రయాస అంతా వృధా అయిపోయింది.. పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో ఎంతో నష్టపోయారు.. మండల పరిధిలోని జంపాపురం, ఐరన్‌గల్, చిన్న భూంపల్లి, పెద్దభూంపల్లి గ్రామాలల పొలాల్లో రైతులు గత వారం రోజుల క్రితం కురిసిన వానలకు పత్తి విత్తనాలను వేసుకున్నారు..భూమిని చదును చేసుకుని సాగుకు సిద్ధం చేసుకుని అప్పులు చేసి విత్తనాలను కొనుగోలు చేసి ఎంతో సంతోషంతో పత్తి విత్తనాలను విత్తారు..కాగా విత్తిన విత్తనాలుకాస్తా మొలకెత్తు తున్న సమయంలో శుక్రవారం రాత్రి భారీగా కురిసిన వర్షానికి పంట పొలాల్లో ఇసుక మేటలు వేసాయి ముఖ్యంగా పొలాల్లో భారీగా నీరు పారి మొలకెత్తిన విత్తనాలు కొట్టుకొని పోయాయి..అంతేకాక పొలాల్లో గుంతలు ఏర్పడి నీరు నిలిచాయి.. అలాగే ఇసుక మేటలు వేయడంతో పొలాలన్నీ పాడైపోయాయని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.. తాము అప్పులు చేసి విత్తనాలు వేసామని అయితే దేవుడు ఈ రూపంలో తమకు నష్టం కలిగించా డన్నారు.. అలాగే కురిసిన వర్షానికి విద్యుత్ స్థంబాలు సైతం నేల కొరిగాయి.. దీంతో ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్థంబాలను సరిచేసి విద్యుత్‌ను పునరుద్ద రించారు. మట్టిలో కొటు ్టకుని పోయిన విత్తనాలను చూసి రైతులు లబోదిబోమంటునా ్నరు.. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు..



## జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసిన.. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, జూన్ 8, ప్రభాతవార్త :**
నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య శనివారం జిల్లా ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. తెదేపా నాయకులు వీరం ప్రసాదరెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి, సర్వోత్తమ్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డిలతో పాటు ఎమ్మెల్యే జయసూర్య జిల్లా కలెక్టర్ శ్రీనివాసులును, ఎస్పీ రఘువీరారెడ్డిలను కలిశారు. అదేవిధంగా నంద్యాల ఎమ్మెల్యే ఫరూక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా...

**- బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి ధన్యవాదాలు : తమ్మిదల నాగతులసిరెడ్డి**



**మిడుతూరు, జూన్08, ప్రభాతవార్త;**
మిడుతూరు మండల పీరుసాహెబ్‌పేట సహకార సొసైటీ సింగిల్ చైర్మన్ పదవికి రాజీనామా చేసినట్లు తమ్మిదల నాగతులసిరెడ్డి అన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు, చిన్న వ్యాపారస్థులకు ఉపయోగపడే ఇలాంటి పదవి చేపట్టడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర వైకాపా యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి.. ప్రత్యేక ధన్యవాదములు అని చెప్పారు. ముఖ్యంగా రైతులకు అవసరమయ్యే రుణాలు మంజూరు చేయడానికి తన పరిధిలో ఎటువంటి జాప్యం లేకుండా కృషి చేశానన్నారు. అదేవిధంగా తాను చైర్మన్‌గా పదవి చేపట్టిన నాలుగు సంవత్సరాల పది నెలల్లో రైతులు, సొసైటీ సిబ్బంది సహకారం మరువలేనిదన్నారు. మండలంలో నాగలూటి, కడుమూరు, మాసాపేట, చెరకుచర్ల, చింతలపల్లి గ్రామాల్లో ఒక్కొక్కటి రూ.42 లక్షల నిధులతో మల్టీ పర్పస్ స్పెషాలిటీస్ సెంటర్‌లను నిర్మించామని, నా హయాంలో దాదాపు రూ.15 కోట్ల నిధులతో రైతులకు, ఇతర చిన్న వ్యాపార రుణలు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో మిడుతూరు మండలంలోని ఈ సహకార సొసైటీలో ఎన్నడూ లేనివిధంగా నిధులు మంజూరు చేయడం, రైతులకు అందుబాటులో ఉండే విధంగా ధాన్యం నిల్వ చేసుకునే గోడౌన్లను ఏర్పాటు చేశామన్నారు. సొసైటీ ద్వారా అభివృద్ధి పనులకు ముందుకు సాగడానికి సహకరించిన రైతులకు, నాయకులకు, సొసైటీ సిబ్బందికి కృతజ్ఞతలు అని తమ్మిదల నాగతులసిరెడ్డి చెప్పారు.

# వాల్మీకి విద్యార్థులకు ప్రతిభ పుష్కారం

**నందవరం, జూన్ 8, ప్రభాతవార్త:** గత ఏడాది 10వ తరగతి చదువుతూ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన వాల్మీకి విద్యార్థిని, విద్యార్థులకు వాల్మీకి మహర్షి ప్రతిభ పురష్కారం వాల్మీకి ఉపాధ్యాయ సంఘం అధ్వర్యంలో అందించడం జరిగింది. శనివారం మండల కేంద్రమైన నందవరంలో శ్రీమాత బంగారం అవ్వ దేవాలయం వద్ద పురష్కార సభను వాల్మీకులు ఏర్పాటు చేశారు. ఈసభకు ముఖ్య అతిథులుగా టి వృశేన్, బి వెంకటేశ్వర్లు, బి తిమ్మారెడ్డి, బి నాగరాజు, పి నారాయణ, బి వెంకట్‌రెడ్డిలు కార్యక్రమం నిర్వహించారు. ఈసభనుద్దేశించి వారు మాట్లాడుతూ కస్తూరిభా గాంధీ, బాలికల ఉన్నత పాఠశాల, నందవరం, నాగలదిన్నె, మోడల్ స్కూల్, కనకవీడు ఇబ్రహిం పురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 2023-24 విద్యాసంవత్సరంలో 10వ తరగతి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వాల్మీకి కమ్యూనిటికి చెందిన సుమారు 21 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారం అందిచారు. అంతేకాకుండా విద్యాభ్యాసంలో అంచలంచెలుగా ఎదిగి నిరుద్యోగ చీకటిని వెల్లగొట్టాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడ ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉత్తమమైన అలోచనల్లోకి మళ్లించేవిధంగా క్రమశిక్షణను నేర్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుడు గజేంద్రనాయుడు, లింగమూర్తి, ఓ మల్లేష్, వార్డు మెంబర్ రామాంజనేయులు, చుక్కా బాలరాజు, వృశేని, దండు నాగరాజు, సప్లయర్ వీరేష్, నాగరాజ్, గవ్వల విశ్వనాథ్, నందవరం గ్రామ వాల్మీకి నాయకులు, యువకులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో వైసీపీ నాయకుడు మృతి -నివాళ్లు అర్పించిన ఎంపీపీ



**బేతంచెర్ల, జూన్ 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోర్లగుట్టకు చెందిన వైసీపీ నాయకుడు భాస్కర్ పుల్లయ్య (84) గుండెపోటుతో మృతి చెందగా ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి శనివారం నివాళ్లు అర్పించారు. భాస్కర్ పుల్లయ్య గుండెపోటులో ఈనెల 7న రాత్రి మృతిచెందారు. సమాచారం అందుకున్న ఎంపీపీ, వైసీపీ నాయకులు వెంకిరెడ్డి, చలపతిరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, భాస్కర్, రామిరెడ్డి, తదితరులు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ భాస్కర్ పుల్లయ్య పార్టీకి తనవంతు సేవలు అందించారన్నారు. ఓ నాయకున్ని కోల్పోవడం పార్టీకి తీరనిలోటని వారు అన్నారు.

## ప్రజల పక్షాన సి.పి.యం.పార్టీ ఉద్యమించాలి



**నందికొట్కూరు, జూన్ 8, ప్రభాతవార్త:** రాజకీయ అధికార దాహం కోసం అనేక వాగ్దానాలు ఇచ్చారని వాటి అమలు కోసం ప్రజల పక్షాన ఉద్యమించాలని సి.పి.యం.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగరాజు, ఎం.నాగేశ్వరావు పిలుపు నిచ్చారు. శనిఇవారం స్తానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారం కోసం ఎన్నికల్లో బూర్జువ పార్టీలు వియ్యాల విడిగా మద్యం, డబ్బులను ఏరులై పారించారని వారు తెలిపారు. కేంద్రంలో నరేంద్రమోడీ మతోన్మాదాన్ని రెచ్చకొట్టి లబ్ది పొందాలని చూశారని కానీ పూర్తి మెజార్టీ ఇవ్వకుండా మంత్రులను సైతం ఓడించారని మోడీకి ఓటింగ్ శాతం తగ్గిపోయిందన్నారు. ఇప్పటికైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగుతున్న నిరుద్యోగాన్ని దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ ఉఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కె.బాస్కర్‌రెడ్డి, పక్కీర్‌సాహెబ్, గోపాలక్రిష్ణ, బెస్తరాజు, వి.శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరయోధుడు, స్పూర ద్రూపి, ఎవరికి తలవంచని దార్శనికునికి ఘన నివాళ్లు



**కొలిమిగుండ్ల, జూన్ 8, ప్రభాతవార్త:** అక్షరయోధుడు, స్పూరద్రూపి, ఎవరికి తలవంచని మేరుపర్వతం, దార్శనికుడు, ఒకవ్యక్తి నుండి వ్యవస్థగా ఎదిగిన మహామనిషి అయిన రామోజీ రావు మరణం మన సమాజానికి తీరని లోటని కొలిమిగుండ్ల నాయకులు ఎంవి శివరామిరెడ్డి, అందే రాము, చిన్నపురెడ్డి, డిష్ గోపాల్‌లు పేర్కొన్నారు. శనివారం బనగానపల్లె శాసన సభ్యులు బీసీ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రామోజీరావు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఆయన మధ్యలేకుండా ఇంత త్వరగా వెళ్లిపోవడం బాధకరమన్నారు. ఏమైనా విధి బలీయమైనది స్వర్గానికి వెళ్లిన ఆయన పరమ పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని విషన్నవందనంతో ప్రార్థించారు. ఈకార్యక్రమంలో ఎంవి శివరామిరెడ్డి, అందె రాము, చిన్నపురెడ్డి, డిష్ గోపాల్, బొట్టు స్వామి, టైలర్ రాముడు, బాయికాడి వృశేన్, మల్లిఖార్జున యాదవ్, బాష, మందా, అఫీస్ గోపాల్, మందా నారాయణ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరనిలోటు



**నందికొట్కూరు, జూన్ 8, ప్రభాతవార్త:** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరనిలోటని టి.డి.పి.నాయకులు రబ్బానీ బ్రదర్స్ మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్లో రబ్బానీ, కౌన్సిలర్ జాకీర్ తెలిపారు. శనివారం స్తానిక కాంప్లెక్స్‌లో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు రైతు కుటుంబంలో పుట్టి ఎన్నో వ్యవస్థలు నెలకొల్పి వేలాది మందికి ఉపాధి చూపారన్నారు. అంతేకాక విలువలతో కూడిన సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పసుల శ్రీనువాసులు, రిటైర్డ్ ఎస్సై జాన్, రాజు, అయ్యన్న, కళాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాస్... సుప్రీంలాంటి వ్యక్తి...

– ఏది జరగాలన్నా... కూటమి సభ్యులతో చర్చించాల్సిందే – మాజీ కౌన్సిలర్ రామచంద్ర



**ఆదోనిలీగల్, జూన్08, ప్రభాతవార్త;** ఆదోనిలో ఎన్నడూ లేనివిధంగా కొత్త ఎమ్మెల్యే విజయం సాధించాడన్న విషయం గుర్తించుకోవాలని కూటమి నాయకలు, కార్యకర్తలు గుర్తించుకొని మెలగాల్సిన అవసరం ఉందని ఆదోని టీడీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ సిమెంట్ రామచంద్ర, షాషావలి, మల్లేష్, సోమశేఖర్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని సిటీ కాంపౌండ్‌లో ఉన్న టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కూటమి సభ్యులు అనగా టీడీపీ, జనసేన, బీజేపీలు అనే విషయాన్ని గుర్తించుకొని మూడు పార్టీల నాయకులు సమష్టిగా ఏకపక్షంగా చరి ంచుకొని స్థానిక ఎమ్మెల్యే అధ్యక్షతన పనులు జరిపించుకోవాలన్నారు. ఎవరికి వారే యమునా తీరులా, ఇష్టారాజ్యంగా వ్యవహరించకూడదన్నారు. రాష్ట్ర సీఎంగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం కూడా జరగలేదని, అప్పుడే పట్టణంలో ఇష్టారాజ్యంగా కొన్ని కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి పగ్గాలు చేపడితేగానీ అర్థం ఉండదన్నారు. ఏదీ చేయాలన్నా, జరగాలన్నన సుప్రీంలాంటి వ్యక్తి ఎమ్మెల్యే అధ్యక్షతనే జరగాలన్న విషయాన్ని కూటమి నాయకులందరూ గుర్తించుకోవాలని వారు తెలిపారు. ఈ సమావేశలంఓ నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతిపట్ల టిడిపి నాయకుల సంతాపం



**బండిఆత్మకూరు, జూన్ 8, ప్రభాతవార్త:** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతి పట్ల టిడిపి నాయకులు మండలంలోని టిడిపి కార్యాలయం వద్ద రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి నాయకులు, కార్యకర్తలు నివాళ్లు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. ఈసందర్భంగా రామోజీరావు మీడియా, వినోద రంగాల్లో నిష్ణాతుడని తెలుగు జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పడంలో ప్రసిద్ది చెందారన్నారు. జర్నలిజం, సాహిత్యం, సినీమారంగంలో ఎనలేని సేవలు అందిచారన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మవిభూషన్ ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నందిపాటి నరసింహారెడ్డి, బైరెడ్డి సుబ్బారెడ్డి, మధు, జాకీర్ ఖాన్, నాగేశ్వర్‌రెడ్డి, మురళీదర్‌రెడ్డి, చెన్నారెడ్డి, బుల్లెట్ రాఘవరెడ్డి, ఆదిలక్ష్మీరెడ్డి, వెంగళ్‌రెడ్డి పేట శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలు



**అవుకు, జూన్ 8, ప్రభాతవార్త:** అవుకు మడలంలోని మదర్‌మోడల్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో శనివారం ఉపాధ్యాయులకు స్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతవారం రోజుల నుండి మదర్‌మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులకు శిక్షణ పూర్తి అయిన సందర్భంగా పత్రాలను అందజేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుల గురించి గురువు లేనిదే విద్యలేదు. విద్యలేనిదే జ్ఞానం లేదు జ్ఞానం లేకపోతే ఈలోకం మనుగడ ఉండదని అందుకే ప్రపంచానికి అధిపతి గురువు అని మనకు ప్రత్యక్షదైవం గురువని ఆయన తెలిపారు. సమాజంలో గురువుకున్న స్థానం ఎంతో ఉన్నతమైందని మనలో అజ్ఞాన పొరలు తొలగించి జ్ఞానాన్ని వెలికితీసేవాడు గురువని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మదర్‌మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యా యులు మురళీమోహన్, స్కూల్ ప్రిన్సిపాల్ సాయి కృష్ణవేణి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు ఘన నివాళి




**బేతంచెర్ల, జూన్ 8, ప్రభాతవార్త:** తెలుగుదినపత్రిక ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, అక్షర యోధుడు రామోజీరావుకు టిడిపి నాయకులు, పాత్రికేయులు, ప్రజలు శనివారం స్థానిక పాతబస్టాండ్ నందు ఘనంగా నివాళ్లు అర్పించారు. పాతబస్టాండ్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ఈనాడు రామోజీరావు వ్యక్తి కాదని వ్యవస్థ అని కొనియాడారు. దినపత్రికతో జీవితాన్ని ప్రారంభించిన అన్నిరంగాల్లో తనదైన శైలిలో రాణించిన యోధుడన్నారు. అలాంటి వ్యక్తి అకస్మిక మృతి తీరనిలోటన్నారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని దేవున్ని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షెక్షావలి చౌదరి, మండల కన్వీనర్ యల్ల నాగయ్య, ఉన్నం చంద్రశేఖర్, ఉన్నం సుధాకర్, జాకీరుల్లా బేగ్, పోలూరు శ్రీనివాసరెడ్డి, ఎ.ప్రతాప్‌రావు, పోలూరు నవీన్, జనసేన నాయకులు మద్దిలేటి తదితరులున్నారు.

## ఆదర్శపాఠశాలలో మిగిలిపోయిన ఖాళీల సీట్లభర్తికి ధరఖాస్తులు



**పగిడాల, జూన్ 8, ప్రభాతవార్త :** పగిడ్యాల ఆదర్శపాఠశాలలో 6, 7, 8 తరగతుల యందు మిగిలిన ఖాళీలసీట్లభర్తీ కోసం 13వతేదీ ప్రవేశపరీక్ష కోసం దరఖాస్తులను స్వీకరించడంతోపాటు ఉదమం 10గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహించడంజరుగుతుందనీ ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. శనివారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆశక్తిగల విద్యార్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించి ప్రవేశపరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. స్కూల్ పనివేళలో ముందుగా పేర్లునమోదు చేసుకున్నవారికి ప్రవేశపరీక్ష రాసేఅవకాశం వుంటుందన్నారు. విద్యార్థులు సాధించిన మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ సుజన తెలిపారు.

## టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడిని సన్మానించిన వాల్మీకులు

- టీడీపీ పార్టీ అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు
- టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప



**కౌతాళంరూరల్, జూన్08, ప్రభాతవార్త;** టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు, ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానం మాజీ ట్రస్టుబోర్డు చైర్మన్ చెన్నబసప్ప ధనిని వాల్మీకి సోదరులు శనివారం సన్మానించారు. పూలమాలలు, దుశ్శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. టీడీపీ పార్టీ అధికారంలోకి రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెన్నబసప్ప మాట్లాడుతూ టీడీపీ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన ప్రతిఒక్క కార్యకర్త, నాయకుడికి, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరనిలోటు




**వెలుగోడు, జూన్ 8, ప్రభాతవార్త:** రామోజీరావు మరణం మీడియా రంగానికి తీరనిలోటని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి తెలిపారు. శనివారం స్తానిక పార్టీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం తేదేపా నాయకులు మొమిన్ రసూల్, సి.బి.యన్.హుసేన్‌బాష, హిదాయత్ ఆలీఖాన్ మాట్లాడుతు పత్రికా రంగంలో, సినీరంగంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న మహానీయుడని, ఎన్నో వ్యవస్థలను ఏరా ్పటు చేసి వేలాది మందికి ఉపాధి చూపిన వ్యక్తి అని వారు కొనియాడారు.

## ఎన్‌డీయే ప్రభుత్వం ఏర్పాటు కావడం పట్ల హర్షం...

– ఎన్నికల్లో ఎన్‌డీయే గెలుపుకు కృషి చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు



**కౌతాళంరూరల్, జూన్08, ప్రభాతవార్త;** ఎన్‌డీయే ప్రభుత్వం ఏర్పాటు కావడం పట్ల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం మంత్రాలయం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి, వాల్మీకి లక్ష్మన్న ఇంటి ఆవరణలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలైన కౌతాళ, కోసిగి, పెద్దకడుబూరు, మంత్రాలయం మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎన్‌డీయే కూటమి ఆంధ్రప్రదేశ్‌లోనూ, కేంద్రంలోనూ ఘన విజయం సాధించినందుకు సంబరాలు జరుపుకున్నారు. మంత్రాలయం జనసేన పార్టీ ఇన్‌చార్జి వాల్మీకి లక్ష్మన్నను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి లక్ష్మన్న మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డీయే కూటమి ప్రభుత్వం ఈనెల 12వ తేదీన ప్రమాణస్వీకారం చేస్తారని, ప్రభుత్వంలో జనసేన పార్టీ భాగస్వామి అయ్యినందువల్ల మంత్రాలయం నియోజకవర్గంలోని జనసేన కార్యకర్తలు, నాయకుకు అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తాను అండగా ఉంటానని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కూడా మాట ఇచ్చారన్నారు. నియోజకవర్గంలోని సమస్యలు కానీ, గ్రామాల సమస్యలు కానీ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సమస్యలు కానీ పార్టీ అధినేత దృష్టికి తీసుకురావాలన్నారు. వచ్చే ఐదేళ్లల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు మండల నాయకులు గణేష్, కోసిగి మండల నాయకులు వీరారెడ్డి, యేసోబు, కౌతాళం మండల నాయకులు సుమిత్ర, ముని, అబ్రహాం, రాజు, చినన , ఎర్రిస్వామి, శాంతి, రజబ్, ఉమేష్, అయ్యప్ప, గోపాల్, శివరాజ్, గోపాల్, హనుమంతు, వసీం, లింగప్ప తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల సొసైటి సభ్యులు వివరాలు నమోదు చేసుకోండి



**కొలిమిగుండ్ల, జూన్ 8, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని సహకార పరపతి సంఘం క్యానం.195 సంఘంలో గల సభ్యులు ప్రతి ఒక్కరు తమ అధార్‌కార్డు, పాన్‌కార్డు, మొబైల్ ఫోన్‌నం. పాస్వర్డ్‌సైజు ఫోటోలు కొలిమిగుండ్ల సహకార పరపతి సంఘం కొలిమిగుండ్ల నందు అందజేయాలని ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఆర్ కేశవర్ధన్ శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘంలో సభ్యులుగా ఉన్నటువంటి సభ్యులు పూర్తి వివరాలు అన్‌లైన్‌లో చేర్చుడానికి ప్రతిఒక్కరు వారికి సంబంధించిన ధృవపత్రం అందజేసి వివరాలు నమోదుచేయడానికి సహకరించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9966986297 సెల్‌నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## కులమతాలకు అతీతంగా స్నేహాభావంతో మెలగాలి - చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి



**అవుకు, జూన్ 8, ప్రభాతవార్త:** ప్రజలు కులమతాలకు అతీతంగా స్నేహాభావంతో మెలగాలని వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి కోరారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు సంఘం ప్రారంభోత ్సవంలో చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా చర్చీలు కానీ, మసీదులు కానీ, దేవాలయాలు కానీ అభివద్ధిచేసే కార ్యక్రమంలో తన వంతు కృషి ఉంటుందని ఆయన తెలిపారు. తనకు ఎలాంటి కుల మత బేధాలు లేవని పార్టీలతో సంబంధం లేకుండా ఏవరైనా సరే వారి సమస్యలను తెలపవచ్చుని ఆ సమస్యలను తీర్చుడానికి ప్రజలందరికి ఎల్లవేళల అందుబాటులో ఉంటానని అయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు అవుకు పట్టణ ఉప సర్పంచ్ చల్లా రఘునాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాస్టర్ జ్ఞానశౌర్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రివర్గ విస్తీర్ణంలో సీనియర్ ఎంఎల్‌ఏలకు అవకాశం దక్కెనా..!?

: శ్రీశైలం నియోజకవర్గానికి వరించనున్న మంత్రి పదవి
: నియోజకవర్గంను అభివృద్ధి చేయాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాబినెట్‌లో అవకాశం
: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డాకు మంత్రి పదవి వరిస్తే నియోజకవర్గంలో ఉహించని అభివృద్ధి
: నల్లమలను పర్యటకశాఖ హబ్‌గా టిడిపి ప్రభుత్వంలో అడుగులు వేసేనా
: గత టిడిపి ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులకే మళ్లీ పదవులా
: కంచుకోట నియోజకవర్గంలో టిడిపి పార్టీకే గెలుపు మెజార్టీ ఇచ్చిన నాయకత్వం





**ఆత్మకూరు జూన్08,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో ఎన్నికలు జరిగిన ప్రతిసారి తెలుగుదేశం పార్టీ జెండా చూపిస్తూ పార్టీ నాయకులో, కార్యకర్తలో అభిమానులో ఎన్నలేని ఉత్సహాంను నింపి తెలుగుదేశంపార్టీ పెద్దలు, నాయకులతో పాటు ఇతర రాష్ట్రా పాలకులు తప్పని సరిగ్గా ఈ నియోజకవర్గంను సందర్శించాల్సి ఉంటుంది. మే 13వతేదిన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శ్రీశైలం నియోజకవర్గం ప్రజలు కంచుకోట నియోజకవర్గంలో టిడిపి పార్టీకే గెలుపు మెజార్టీని ఇచ్చిన నాయకత్వం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి దక్కిందని చెప్పవచ్చు. వైసిపి పరిపాలనలో ప్రజలు నష్టపోయారని విషయాని గమనించిన ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి గెలుపు ఓటమిలను పక్కన పెట్టి నియోజకవర్గ ప్రజల కోసమే పాటుపడుతూ నిరంతరం టిడిపి పార్టీ కార్యాక్రమాలను చేపడుతూ ప్రజా అభిమానాని సంపాదించుకోని నేడు నియోజకవర్గంలో తిరుగులేని ప్రజా నేతగా నిలిచారు. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం పరిపాలనలో రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్గ విస్తీర్ణలో ఈసారి జరగబోయో మంత్రుల జాబితాలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేరును ఆ పార్టీ నాయకులు ఖరారు చేస్తున్నట్లు సమాచారం. నల్లమల పర్యటకశాఖ హబ్‌గా శ్రీశైలం నుంచి మహనంది వరకు మొత్తం పర్యటక కేంద్రాలు అధికంగా ఉండడంతో ఈ ప్రాంతాని అభివృద్ధి చేయాలంటే నియోజకవర్గం ఎంఎల్‌ఏకు మంత్రి పదవి వరిస్తే శ్రీశైలం నియోజకవర్గం ఉహించని అభివృద్ధి కొనసాగించే విదంగా ముందుకు వెళ్తాందని ప్రజల నమ్మకం. గత ప్రభుత్వంలో మంత్రి పదవులు చేపట్టిన సీనియర్ నాయకులకే మళ్లీ మంత్రి పదవులు ఇస్తారా...? లేక పార్టీ కోసం ఉత్సహంగా పనిచేస్తూ నియోజకవర్గంలో 25 సంవత్సరాల రాజకీయ చరిత్రను తిరగవ్రాసి శ్రీశైలం గడ్డపై తెలుగుదేశం జెండాను ఎగరవేసిన ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి సీనియర్‌ల జాబితాలో అవకాశం దక్కుతుంది అనే విషయం నాయకుల్లో, కార్యకర్తలో ఎంతో ఉత్సహంను నింపుతుంది. ఎన్నో సంవత్సరాల నుంచి శ్రీశైలం నియోజకవర్గం నుంచి మంత్రి పదవి లేని నాయకత్వంగా కొనసాగించిన్నప్పటికి టిడిపి ప్రభుత్వం నుంచి ఈసారి దేశంలోనే జ్యోతిర్లింగాలలో ఒకటైన శైవ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం పేరును దృష్టిలో ఉంచుకోని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 12వతేదిన కొత్త మంత్రులు, ఎంఎల్‌ఏ, ఎంపిలతో కలసి ప్రమాణ స్వీకారంను చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే శ్రీశైలం నియోజకవర్గంలో హోరాహోరిగా కొనసాగిన ఎన్నికల్లో నువ్వా నేనా అంటూ పోటీ పడుతున్న తరుణంలో వైసిపి ప్యాన్ రెక్కలు విరిచి సైకిల్ స్పీడ్ పెంచి నియోజకవర్గంలో 6,041మెజార్టీతో నియోజకవర్గ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి గెలుపోందారు. రాజకీయ చరిత్ర తిరుగవ్రాసి నేడు రాష్ట్రంలోనే శ్రీశైలం నియోజకవర్గం అంటే ఓ ప్రత్యేక స్థానంను నిలిపి నాయకత్వంతో ఉన్న ప్రజా అధినేతగా ప్రజల ముందుకు దూసుకెళ్తున్నారు.

నేడు ఆత్మకూరు పట్టణంలో ప్రభంజనం మద్యలో భారీ విజయోత్సవ ర్యాలీ... శ్రీశైలం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుంచి ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని అత్యధిక మోజార్టీతో గెలిపించడంతో నేడు ఆత్మకూరు పట్టణంలో ప్రభంజనం మద్యలో భారీగా విజయోత్సవ ర్యాలీని కొనసాగించనున్నారు. ముందుగా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు హాజరై పార్టీ కార్యక్రమాలను ముందుకు నడిపించనున్నారు. నంద్యాల టర్నింగ్ నుంచి గౌడ్ సెంటర్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం అక్కడా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలు అభివృద్ధి పలు రాజకీయ అంశాలను మాట్లాడేందుకు బహిరంగసభను ఏర్పాటు చేశారు. ఏదిఏమైన్నప్పటికి కంచుకోట శ్రీశైలం నియోజకవర్గంలో 25సంవత్సరాల తరువాత టిడిపి జెండాను ఎగరవేయడంతో ఈసారి జరగబోయో మంత్రివర్గ విస్తీర్ణంలో ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి అవకాశం కలిప్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మేదావులు, విద్యావంతులు, రాజకీయ విశ్లేషకులు కోరుతున్నారు.

## మున్సిపాల్టి పనులపై యంయల్ఏ అరా... బిక్కు బిక్కు మంటున్న ,అధికారులు కాంట్రాక్టర్లు?



**నంద్యాల, జూన్ 8,ప్రభాతవార్తప్రతినిధి :** అదికారంలో ఉందీకదా.. అంటు మున్సపాల్టిలో ఎవరు ఇష్టము వచ్చినట్లు వారు పనులు చేసి కోట్లల్లో బిల్లు డ్రా చేసేరనే అరోపనుల వస్తున్న తరుణంలో నూతన యంయల్ఏ యన్‌యండి ఫరూక్ మున్సపాల్టిలో జరిగిన పనులపై విచారణ చేస్తామని ఫైలుఅన్నింటిని భద్రంగా ఉంచాలని సమాచారము పంపడము కాంటాక్టర్లు వైసిపి నాయకుని ఇంటికి క్యూకట్టినట్లుసమాచారము.సార్వత్రిక ఎన్నికలో నంద్యాల నియోజక వర్గంలో తెలుగు దేశం పార్టి అభ్యర్తి యంయన్‌డి ఫరూక్ బారీ విజయంతో గెలిచారు.అయితే నంద్యాల నియోజక వర్గానికి అయువుపట్టు మున్సపాల్టి దీనిపై గతంలో పలు అరోపనలు ఉన్నాయి. ఇందులో పనుల చేయకుండనే బిల్లు డ్రా చేయడము అలాగే మున్సపాల్టిలో జీతము తీసుకుంటు వైసిపి నాయకుల ఇల్లల్లో పనులు చేయడము జరుగుతుంది. అలాగే డంప్‌యాడు విషయంలో పనుల అరోపలు ఉన్నాయి. వీటితో పాటు నంద్యాల పట్టణంలోని యస్‌బిఐ కాలనీ వద్ద ఉన్న స్థలము వివాదము ఇటీవలే పద్దె దుమారము రేపింది. దీనితో కోట్లు చేతులు మారాయనే వాదనలు ఇటీవల వినిపించాయి.అలాగే ఉద్యోగాలు చేయ కుండాజీతాలు తీసుకుంటున్నారనే పలు అరోపనులపై యంయలఏ అరా తీసినట్లు సమాచారము.దీనితో మున్సపాల్టిలో గతంలో చేసిన ప్రతి పనులపై విచారణ జరిపించాలని అక్కడున్న ప్రతి ఫైలును భద్రంగా ఉంచాలని అలాగే వివరాలు కావాలని మున్సపల్ కమీషనరును ఫరూక్ కోరారు.ఈ పనుల విషయంలో కమీషనరును మందలించినట్లు కూడా సమాచారము. దీనితో మున్సపాల్టిలో ముఖ్యమశాఖ అదికారులు,కాంట్రాక్టర్లు వైసిపి నాయకుని ఇంటి వద్దకు క్యూకట్టినట్లు సమాచారము .దీనికి తోడు నాడు పనులు చేసిన చేయించిన కొందరు ముఖ్యఅదికారులు కూడా ఇక్కడ లేక పోవడము కూడా పలు అనుమానాలకు తావు ఇస్తుంది.అయితే 5సంవత్సరా లపాటు ఒక నాయకుడిదే అయన సారథ్యంలో చేసిన అవినీతి పనుల చిట్టా అరా తీస్తున్నట్లు సమాచారము.అయనదే మొత్తం పెత్తనము కాబట్టి ముందు జా గ్రత్త చర్యగా అదికారులు అ నాయకుడిని కలిపి తమ గోడును తెలిపినట్లు తెలుస్తోందవి

## ఎస్ఆర్‌బీసీ కాలువలో ట్రాక్టర్ పడి వ్యక్తి మృతి.....





**మిడుతూరు, జూన్08, ప్రభాతవార్త;** మండలంలోని అలగనూరు గ్రామానికి చెందిన మక్బూల్(30) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు ఎస్ఆర్‌బీసీ కాలువలో ట్రాక్టర్ ఇంజన్‌తో సహా పడి మృతిచెందాడు. మృతుడు పొలం నుంచి ట్రాక్టర్ ఇంజన్‌ను తీసుకొని అలగనూరు గ్రామంలోకి వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపు తప్పడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అయితే ట్రాక్టర్ ఇంజన్‌లో మృతుడు మక్బూల్‌తో పాటు మరో వ్యక్తి ఉన్నాడని పుకార్లు వ్యాపిస్తున్నాయి. అది ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.

## గౌరు చరితావెంకటరెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు టీడీపీలో చేరిక



**గడివేముల, జూన్08, ప్రభాతవార్త;** మండలంలోని కొర్రపోలూరు గ్రామంలో వైసీపీ సర్పంచ్ మాలిక్‌బాషా, వైసీపీ ఉప సర్పంచ్ హుసేన్‌తో పాటు 20 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే గౌరు చరితా వెంకటరెడ్డి దంపతుల సమక్షంలో టీడీపీలోకి చేరారు. వారికి గౌరు దంపతులు పసుపు కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ టీడీపీ సిద్ధాంతాలు మెచ్చి పార్టీలోకి చేరుతున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సంక్షేమాన్ని నూతన ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలి




**చాగలమర్రి ,జూన్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోయే తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరల పదవీ బాధ్యతలు చేపడుతున్నందు వల్ల ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సంక్షేమాన్ని బాధ్యతగా తీసుకోవాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శివశంకర్ కోరారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని ఎస్టీయు కార్యాలయంలో మండల అధ్యక్షులు మస్తాన్ బాషా ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వన నూతనంగా ఏర్పాటవుతున్న ప్రభుత్వానికి, స్థానికంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన భూమా అఖిలప్రియకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ ప్రభుత్వమైనా పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయుల, ఉద్యోగుల, పెన్షనర్ల సంక్షేమాన్ని విస్మరించి అధోగతి పాలైందన్నారు. నూతన ప్రభుత్వంలో భాగమైనా ఉపాధ్యాయులు, ఉద్యోగుల, పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మా సమస్యలను పరిశీలించి బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని, పీఆర్‌సీ ఆలస్యమవుతున్నందున ఐఆర్ ప్రకటించాలని కోరారు. 117వ జీవోను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావాలని, నిరుద్యోగుల ఆకాంక్షను నెరవేరుస్తు మెగా డీఎస్సీని ప్రకటించాలని కోరారు. అలాగే ఈ నూతన ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, మండల ప్రధాన కారదర్శి సుబ్బారావు, ఆర్థిక కార్యదర్శి ఉసేన్, మాజీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, అంబటి రాజశేఖర్‌రెడ్డి, గురుచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## సినీరంగంలో త్రిబుల్ ఆర్ సంచలనం రాజకీయరంగంలో త్రిబుల్ ఎన్ సంచలనం సృష్టించనుందా!

**బేతంచెర్ల, జూన్ 8, ప్రభాతవార్త:** తెలుగు సినీ పరిశ్రమలో దర్శకుడు నటుల పేరులోనే మొదటి అక్షరంతో నిర్మించిన త్రిబుల్ ఆర్ భారతీయ చలన చిత్ర రంగంలో ఓ సంచలనం సృష్టించి అస్కార్ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. నేడు ఎన్డియే కూటమిలో ఏర్పడే నూతన ప్రభుత్వంలో ప్రధాన మంత్రి పేరులో ఎన్ కీలక నేతలు నారాచంద్రబాబు నాయుడు, నితిష్‌కుమార్‌తో కలిపి త్రిబుల్ ఎన్ రాజకీయ రంగంలో సంచలనం సృష్టించనుందా అని చర్చలు ఊపందుకున్నాయి. దేశంలో అతిపెద్ద పార్టీల పాలనకు చరమగీతం పాడుతూ ప్రాంతీయ పార్టీల అధిపత్యం సహితం కేంద్రంలో ఉంటేనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమవుతుందని అనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రాంతీయ పార్టీలన్నింటిని ఏకతాటిపైకి తెచ్చి నేషల్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి అతిపెద్ద పార్టీలున్న రాజకీయ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు కేవలం కేంద్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే అధికారాన్ని చేజిక్కించుకొని పరిపాలన కొనసాగిస్తుండేది. ఈనేపథ్యంలో నేషనల్ ఫ్రంట్ కూటమి ఏర్పడి ప్రాంతీయ పార్టీలకు చెందిన నాయకులు సైతం ప్రధానమంత్రులుగా పగ్గాలు చేపట్టడం జరిగింది. ఇదిచూసిన బిజెపి అధికారంలోకి వచ్చేందుకు 1998లో నేషనల్ డెమోక్రసీ అలయెన్స్ ప్రజాస్వామ్య కూటమి పేరుతో ఇతర పార్టీలను కలుపుకొని కూటమిగా ఏర్పడి 1999లో అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ, ప్రమోద్ మహాజన్ శ్రీకారం చుట్టి అటల్ బిహారివాజ్‌పేయ్ ప్రధాన మంత్రిగా కేంద్ర ప్రభుత్వ పగ్గాలను చేపట్టడం జరిగింది. ఇందులో టిడిపి, జెడియులు భాగస్వాములుగా చేరాయి. అనంతరం 2004లో కాంగ్రెస్ పార్టీ సైతం కూటమి మీద కొన్ని పార్టీలను కలుపుకొని యూపిఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రెండు దఫాలుగా పాలన కొనసాగించింది. 2014లో రెండు దఫాలు అధికారాన్ని కోల్పోవడానికి ఎంతో కొంతకారణమని చెబుతున్న బిజెపి నేత నేటి ప్రధాని నరేంద్రమోడీ అధ్వర్యంలో ఎన్డియే కూటమి అఖండ విజయాన్ని సాధించింది. దీంతో ఎన్డియే కూటమి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ పాలన కొనసాగిస్తు రావడం జరిగింది. ఇందులో ప్రస్తుత టిడిపి, జెడియు నాయకులైన నారా చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్‌లు భాగస్వాములుగా ఉండడం జరిగింది. అనంతరం 2019లో టిడిపి ఎన్డియే కూటమి నుండి తప్పుకుంది. జెడియు నేత కూడ కూటమి నుండి తప్పుకున్నారు. అయితే కూటమి మాత్రం 2019 ఎన్నికల్లో విజయ ఢంకా మోగించింది. దీంతో నరేంద్రమోడీ రెండవసారి కూటమి ప్రధానిగా పగ్గాలుచేపట్టి దేశంలో అనేక సంస్కరణలు చేపట్టడంతో పాటు సరిహద్దుదేశాలు, శత్రుదేశాల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా ఓ దిక్కు రక్షణ రంగాన్ని తీర్చిదిద్దడం మొదలెట్టారు. అదేసమయంలో ప్రపంచంలోని అగ్రగామి దేశాలతో సత్సంబంధాలను ఏర్పాటు చేసుకుంటూ ఆర్థికస్వాలంబన వైపు అడుగులు వేయించడం జరిగింది. ఈనేపథ్యంలో దేశవ్యాప్తంగా జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డియే కూటమికి దూరమైన టిడిపి, జెడియులు దగ్గరయి బరిలో నిలిచాయి. అయితే కూటమిలో చేరి ఎన్నికల బరిలో నిలవడం జరిగింది. అయితే కూటమి మ్యాజిక్ ఫిగర్ సీట్లు సాధించేందుకు అంతంతమాత్రమే ప్రజలు పట్టంకట్టడం జరిగింది. ఇందులో తెలుగు ప్రజలు టిడిపికి, జనసేనకు అధిక ఎంపీ సీట్లు ఇవ్వడం జరిగింది. అలాగే జెడియు కూడ బిహార్‌లో ప్రజలు అధిక ఎంపీ సీట్లను కట్టబెట్టడం జరిగింది.ఎన్డియే, ఇండియా కూటములు రెండు సైతం వీరిని తమవైపు తిప్పుకుంటే కేంద్రంలో ప్రభుత్వ పగ్గాలు చేపట్టవచ్చని నిర్థారణకు వచ్చాయి. దీంతో ఇరువురు నేతలకు పెద్ద ఎత్తున పదవులను కట్టబెట్టెందుకు అవకాశం ఇస్తామంటూ ముందుకురావడం జరిగింది. అయితే ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో పాటు ఎన్డియేలో కొనసాగుతున్న తాము అదే కూటమికే మద్దతు ఇస్తామని ఇరువురు నేతలు తెలిపారు. దీంతో కూటమిలో కీలకంగా మారిన నరేంద్రమోడీ, నారా చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్‌లు వారి వారి రాష్ట్రాల్లో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టి అధునికత వైపు అడుగులేసినా వీరి అధ్వర్యంలో ఏర్పడనున్న నూతన ప్రభుత్వం సినీరంగంలో త్రిబుల్ ఆర్ సృష్టించిన సంచళనాన్ని రాజకీయ రంగంలో త్రిబుల్ ఎన్ సృష్టించనుందా అని వేచిచూడాలి.

## కోడుమూరు టీడీపీ నేత ఇంటి దగ్గర శ్రేణుల సంబరాలు



**గూడూరు,జూన్ 8, ప్రభాతవార్త :** కోడుమూరు సీనియర్ టీడీపీ నేత డి. విష్ణువర్ధన్‌రెడ్డి ఇంటి దగ్గర శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ నెల 4వ తేదిన జరిగిన ఎన్నికల ఫలితాల్లో కోడుమూరు నియోజకవర్గంలోని ఓటర్లు భారీ మేజార్టీతో టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరిని గెలిపించారు. ఈ గెలుపు కోసం టీడీపీ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి ఎంతో శ్రమించారు. గత 40 ఏళ్ల టీడీపీ కలను ప్రజలంతా సాకారం చేయడంతో ఆ పార్టీలోని శ్రేణులంతా సంబరాలను అంబరాన్నింటిస్తున్నారు. ఇందులో భాగమే శనివారం గూడూరు మండలం మల్లాపురం గ్రామ ముస్లీం టీడీపీ శ్రేణులు టీడీపీ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం కోడుమూరు నియోజకవర్గంలో అభివృద్ధికి పాతర వేసిందని, త్వరలో అధికారం చేపట్టే టీడీపీ ప్రభుత్వంతో ఇక్కడి అభివృద్ధి సాధించేలా చొరవ చూపాలని టీడీపీ నేతను కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల టీడీపీ శ్రేణులు సుల్తాన్ భాష,అన్నం భాస్కరరెడ్డి,డీలర్ మిన్నెల హుస్సేన్,మదర్ సాహేబ్,ఉప్పరి కాశమన్న,బోనయ పెద్ద కాశమన్న,బోయదస్తగిరి,చాకలి శీను,పింజరి దస్తగిరిలంతా ఎమ్మెల్యే దస్తగిరిని కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**నందికొట్కూరు,జూన్ 8,ప్రభాతవార్త :** వర్షాల కారణంగా పట్టణ పరిసర ప్రాంతాలలోని లోతట్టు ప్రాంత ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మున్సినపల్ కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమీషనర్ తన చాంబర్‌లో వాటర్‌లైన్స్, శానిటరీ మేస్త్రీలు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశ్యం చేశారు. ఎక్కడైన నీరు నిల్వ ఉంటే వాటిని త్వరతగతిన మెయిన్ డ్రైనేజీలలోకి తరలించి నిల్వలేకుండా చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే వర్షాల కారణంగా వాటర్ పోల్యూట్ కాకుండా తగు చర్యలు తీసుకొని మంచినీటిని సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు.




## అక్కను చూడడానికి వచ్చి అనంత లోకాలకు..

:-విద్యుద్ఘతంతో మహిళ మృతి..



**కోసిగి, జూన్ 8, ప్రభాతవార్త :** ఎన్నో రోజులుగా దూరంగా ఉంటున్న చెల్లెలు తన అక్కను చూడదానికి ఇంటి వచ్చింది.. అయితే విధిరాతను తప్పించుకోలేక అంతలోనే చెల్లెలు నాగజ్యోతి(36) అనంతలోకాలకు వెళ్లిన దురదృష్టకరమైన సంఘటన శనివారం కోసిగిలో చోటు చేసుకుంది..కోసిగి గ్రామానికి చెందిన ఆరోగ్య కార్యకర్త రాధమ్మ చెల్లెలు నాగజ్యోతి సొంత ఊరు ఆదోని..అనంతపురంకు చెందిన తన భర్త కిరణ్‌తో పాటు బెంగుళూరులో ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తోంది.. అయితే ఆదివారం తన అక్క రాధమ్మ కుమారుడుని పుట్టినరోజు ఉండడంతో పాటు అక్కను చూడాలని శుక్రవారం కోసిగిలోని తన అక్క ఇంటికి వచ్చింది..శనివారం రాధమ్మ తన భర్తతో కలసి ఆదోనిలో పని ఉంటే వెళ్లారు.. ఇంట్లో ఒంటరిగా ఉన్న నాగజ్యోతి స్నానం చేసేందుకు నీటిని వేడి చేసే నిమిత్తం హీటర్‌ను పెట్టింది.. కొద్దిసేపటికి నీరు వేడిగా కావడంతో అందులో నుండి వాటర్ హీటర్‌ను తీస్తుండగా విద్యుత్ షాక్ కొట్టింది.. దీంతో గట్టిగా అరిచి అక్కడనే పడిపోయింది.. కొంత సమయానికి పక్క ఇంటి వాళ్లు వచ్చి చూడగా కింద పడి ఉన్న నాగజ్యోతిని చూసి తన అక్క రాధమ్మకు సమాచారం అందించారు.. వెంటనే అంబులెన్సుకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి విగతజీవిగా ఉన్న నాగజ్యోతిని అంబులెన్సులో ఆదోని ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గ మధ్యంలోనే మృతి చెందినట్లు అంబులెన్సు సిబ్బంది తెలిపారు.ఎక్కడో బెంగుళూరులో ఉంటున్న నాగజ్యోతి తన అక్కను చూడడానికి వచ్చి ఇలా అనంతలోకాలకు వెళ్లడంతో వారి బంధువులు, సహచరులు పడుతున్న బాధలు వర్ణానతీతం..విధిరాతను తప్పించుకోవడం ఎవరితరం కాదని పలువురు కన్నీటి పర్యంతమయ్యారు..